సంప్రదాయాలకు నిదర్శనం బోనాలు

ఉస్మానియా దవాఖాన సీఎస్ అడ్మిన్ ఆర్ఎంవో-1 డాక్టర్ జయకృష్ణ

సుల్తాన్‌బజార్,ఆగస్టు 13: తెలంగాణ రాష్ట్రంలో బోనాలు సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని ఉస్మానియా దవాఖాన సీఎస్ అడ్మిన్ ఆర్ఎంవో-1 డాక్టర్ జయ కృష్ణ అన్నారు.ఈ మేరకు మంగళవారం ఉస్మానియా దవాఖానలో బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ వి రమేష్ ఆధ్వర్యం లో శ్రీనల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో బోనాల వేడుక లను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అ తిథిగా విచ్చేసిన ఆయన ఆర్ఎంవో కార్యాలయంలో అమ్మవారికి,బోనాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ఆయన బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ వి రమేష్,కమిటీ ప్రతిని ధులు అశోక్,సీహెచ్ సాయిరాం,దేవేందర్,మహేందర్,జగన్,ధన్‌రాజ్, మహేష్, సూర్య ప్రకాశ్,అన్వర్,సలీం పాషా,కృష్ణ,ఫకీర్,శ్రీనివాస్, సందీప్‌లతో కలిసి అమ్మ వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదల ధర్మాసుపత్రిగా పేరుగాంచిన ఉస్మానియా దవాఖానలో వైద్య ఉద్యోగులు,సిబ్బంది ఘనంగా బోనాల వేడుక లను నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళా ఉద్యోగులు బోనాలతో ఊరేగింపుగా రాగ,పోతరాజులు,శివ సత్తుల నృత్యాలతో ముందుకు సాగుతూ అమ్మవారికి ప్రత్యేక పూజ లను నిర్వహించి తొట్టెలను సమర్పించారు.

ఉస్మానియా దవాఖానాలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న ఉద్యోగులు

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు.మంగళవారం నాంపల్లి నియోజక వర్గం మెహిదీపట్నం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెట్టునట్‌రాజ్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.
– మెహిదీపట్నం , ఆగస్టు 13

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్‌లు అందజేత

కార్వాన్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్‌లో మంజూరైన చెక్‌లను మంగళ వారం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహిను ద్దీన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మతా లకు అతీతంగా అన్నీ వర్గాల వారికి తాము అండగా ఉంటూ ప్రభుత్వ పథకాలను అందించడానికి కృషి చేస్తున్నామని పేర్కొ న్నారు. – మెహిదీపట్నం ఆగస్టు 13

ఫ్యాషన్ టెక్నాలజీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 13 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బ్యాచ్ లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ పరీక్షా ఫీజును స్వీకరిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకట నలో తెలిపారు. ఈ కోర్సు నాలుగో సెమిస్టర్ మెయిన్, రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షా ఫీజును ఈ నెల 16లోగా సంబంధిత కళాశా లల్లో చెల్లించాలని చెప్పారు. పరీక్షలను ఈ నెల లోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.



సమావేశంలో మాట్లాడుతన్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

అందరి మెప్పు పొందిన జంధ్యాల

ముషీరాబాద్, ఆగస్టు 13: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా మంగళవారం కవి కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొని జంధ్యాల పాపయ్య శాస్త్రి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవించినంత కాలం కవిత్వం రాసిన మహనీయుడని, గొప్ప రచనలతో అందరిని మెప్పించారని కొని యాడారు.

కవి, రచయితగా, సంపాదకుడిగా అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో త్రీనాథరావు, గుదిబండి వెంకటరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

రేపు మెగా ఉచిత వైద్య శిబిరం

కాచిగూడ, ఆగస్టు 13 : మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టు బోర్డు ఆధ్వ ర్యంలో ఈ నెల 15న గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ప్రొ.ఎం.ఆర్.వెంకటరావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ర్యాండమ్ బ్లడ్ షుగర్, బీపీ, ఈసీఈ, 2డీ ఎకో, బరువు, కంటి పరీక్ష, డెంటల్ పరీక్ష, కార్డియోలజీ, గైనకాలజీ, ఆర్థో, స్కిన్, జనరల్ ఫిజిషియన్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లోని మ్యాడం అంజయ్య హాల్‌లో ఈ శిబిరం ఉంటుందన్నారు. వివరాలకు సెల్:24659405, 9491627404లలో సంప్రదిం చాలని కోరారు.

అనాథ మహిళ లకు చీరెలు పంపిణీ



మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న పి.గణేష్

అంబర్‌పేట, ఆగస్టు 13: బాగ్‌అంబర్‌పేట డివిజన్ చాకలిబస్తీకి చెందిన సంఘ సేవకు రాలు పొట్ల చెరువు ఆండాలు ప్రథమ వర్ధం తిని పురస్కరించుకొని మూసారాంబాగ్‌లో గల ఏజ్డ్ అండ్ డిజబుల్ వుమెన్ ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్న అనాథ మహిళలకు ఆమె కుమారుడు పొట్లచెరువు గణేష్, కుటుంబ సభ్యులు మంగళవారం చీరెలను పంపిణీ చేశారు. ఆ హోమ్‌లో ఉన్న 120 మంది మహిళలకు వీటిని అందజేశారు. అలాగే గత ఆదివారం మొత్తం మహిళలకు అన్న దానం కూడా చేసినట్లు గణేష్ తెలిపారు.

సన్మానం: చారిత్రాత్మక గోల్కొండ కోట జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయం కులవృత్తుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన తంగేడ్‌పల్లి శివశంకర్‌ను లంగర్‌హౌస్ బస్తీ వాసులు ఘనంగా సన్మానించారు. బుజిలి మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ పరమేష్‌తో పాటు పలువురు శివశంకర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. – మెహిదీపట్నం

బస్తీ దవాఖానల్లో సౌకర్యాలు మెరుగుపరచండి

హకీంపేట కుంటలో ఉన్న బస్తీ దవాఖానల్లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నసీరుద్దీన్

మెహిదీపట్నం ఆగస్టు 13: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించ డానికి బస్తీ దవాఖానల్లో వైద్యశాఖ అధికారులు సౌకర్యాలను మెరుగు పర చాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యు లు ,నానల్‌నగర్ కార్పొరే టర్ ఎండీ.నసీరుద్దీన్ అన్నారు. మంగళవారం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్ కుంటలో ఉన్న బస్తీ దవాఖానను ఎండీ. నసీరుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా అక్కడ ప్రజలకు అందుతున్న సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సేవలు సరిగా అందడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయ డంతో కార్పొరేటర్ నసీరుద్దీన్ వెంటనే ఉన్న తాధికారులకు ఫోన్ చేసి బస్తీ దవాఖానల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని సూచిం చారు.

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కో-కన్వీనర్‌గా డా.పుట్ట పాండురంగయ్య

డా.పుట్టపాండురంగయ్యను సన్మానిస్తున్న కన్వీనర్ జి.ఆనంద్‌గౌడ్

అంబర్‌పేట, ఆగస్టు 13: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అంబర్‌పేట నియోజకవర్గం కో-కన్వీనర్‌గా డీడీ కాలనీకి చెందిన డాక్టర్ పుట్ట పాండురంగయ్య నియమితుల య్యారు. ఈ మేరకు సమితి నియోజకవర్గం కన్వీనర్ జి.ఆనంద్‌గౌడ్ ఆయనకు నియా మక పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శోభాయమానంగా నిర్వహించడానికి తమ వం తు సహకారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నాయిని బుచ్చి రెడ్డి, పి.గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని ఈస్ట్ జోన్ డీసీపీ అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య అన్నారు. ఈస్ట్ జోన్ అడిషల్ డీసీపీగా బాధ్య తలు చేపట్టి సందర్భగా బీజేపీ సీనియర్ నాయకుడు నర్సింగ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో పలు పురు నేతలు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, ఆగస్టు 13

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి డాక్టర్ ఆర్. సీతారామ్ ఎంపిక

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 13. తెలంగాణ సారస్వత పరి షత్తు ప్రతి ఏటా ప్రదానం చేసే డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు పురస్కారానికి ఈ ఏడా దికి గాను ప్రముఖ కవి, విమర్శ కుడు డాక్టర్ ఆర్.సీతారాంను ఎంపిక చేసినట్లు పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం ఎస్సార్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలంది స్తున్న సీతారాం తెలుగు సాహిత్య ప్రక్రియ లలో కవితలు, కవితా సంపు టాలు, విమర్శ వ్యాస సంపు టాలు, పరిశోధన గ్రంథాలు వెలువరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆబిడ్స్ బొగ్గుల కుంట తిలక్‌రోడ్డులో గల సార స్వత పరిషత్తు ప్రాంగణంలోని ఆడిటోరియంలో ఈ నెల 24న దేవుల పల్లి రామానుజరావు 107వ జయంతి సందర్భంగా సీతారామ్‌కు పురస్కారం కింద 25వేల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, శాలువాతో సత్కరిస్తామని ఆయన తెలిపారు.

బైక్ దొంగ అరెస్టు

వివరాలను వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య

చిక్కడపల్లి,ఆగస్టు13 బైక్ దొంగతనం చేసిన యువకుడిని చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం సాయంత్రం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల11న ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బావర్చీ రెస్టారెంట్ పార్కింగ్‌లో మహ్మద్ ఖాలీద్ అనే వ్యక్తి తన బైక్‌ను పార్క్ చేశాడు. హోటల్ లోపలికి వెళ్లి తిరిగొచ్చే సరికి తన బైక్ కన్పించలేదు. దీంతో వెంటనే ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముషీరాబా ద్‌కుకు చెందిన నిందితుడు సుమంత్ అలియాస్ సంతోష్ ఆ బైక్‌ను దొంగలిం చాడని బాగ్‌లింగంపల్లి ఏరియాలో వెహి కల్ చేకింగ్‌లో నిందితుడిని గుర్తించామని వివరించారు. కేసు నమోదు చేశామన్నారు.

ఏపీ నుంచి తెలంగాణ స్వరాష్ట్రానికి.. ఉద్యోగులు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 13. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి కేటాయించిన తెలంగా ణకు చెందిన ఉద్యోగులను తిరిగి స్వరాష్ట్రానికి పంపేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్ మంగళవారం ఓ ప్రకటనలో అన్నారు. మొ త్తం 122 మంది తెలంగాణ స్థానికత కలిగిన నాన్ గెజిటెడ్ ఉద్యోగులను రిలీవ్ చేస్తూ ఆదే శాలను జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.స్వరాష్ట్రానికి ఉద్యోగులు వచ్చేలా కృషి చేసిన టీఎన్జీవో కేంద్ర సంఘం మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు విశేష కృషి తోనే ఏపీలో పని చేస్తున్న తెలంగాణకు చెందిన 112 ఎన్జీవో ఉద్యోగులు స్వరాష్ట్రానికి రావడానికి సఫల మయ్యిందన్నారు.

ప్రముఖ రచయిత్రి, వైద్యురాలు డా.అలూరి విజయలక్ష్మికి కొత్తూరి వెంకటలక్ష్మి,కొత్తూరి సుబ్బయ్య బీక్షతులు పురస్కారాని మంగళ వారం రవీంద్రభారతిలో తెలం గాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ అందజేశారు.

రవి,నటుడు మాడ్గుల వెంకటకృష్ణమోహన్ రచించిన సుప్రభాతం పుస్తకవిష్కరణ, సుప్రభాతం సాంఘిక నాటిక 1232 ప్రదర్శన రవీంద్రభారతి లోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు.

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

చిక్కడపల్లి, ఆగస్టు 13: డెంగ్యూ, చికన్ గున్యా విష జ్వరాలను ఎదుర్కో వడానికి హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించా లని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో ఆ పార్టీ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విష జ్వరాలు విజృంభి స్తున్నా.. ప్రభుత్వ యంత్రాంగం స్పందించడం లేదని మండిపడ్డారు. డెంగ్యూ మరణాలు పెరిగినా ప్రభు త్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్, ప్రభుత్వ హాస్పిటల్స్, బస్తీ దవాఖనాల్లో అన్నిం టా తగు వైద్య సిబ్బందిని నియ మించి రోగ నిర్ధారణ సెంటర్లు మెరుగు పరచాలన్నారు. మంత్రి దామోదర రాజనరసింహ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

దోపిడీ కేసులో నిందితులకు జైలు శిక్ష

కాచిగూడ, ఆగస్టు 13 : దోపిడీ కేసులో ముగ్గురు నిందితులకు సికిం ద్రాబాద్ రైల్వే కోర్టు ఏడాది జైలు శిక్ష, ఒక్కొక్కరికీ రూ.500 చొప్పున జరి మానా విధించింది. దీనికి సంబం ధించి కాచిగూడ రైల్వేపోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివ రాల ప్రకారం...2023 సెప్టెంబర్ 20న ఉందానగర్ రైల్వే జంక్షన్ వద్ద కేశవ అనే ప్రయాణికుడిని ముగ్గురు నిందితులు కత్తితో బెదిరించి సెల్ ఫోన్, నగదును దోచుకున్నారు. వెంట నే బాధితుడు రైల్వేపోలీసులకు ఫిర్యా దు చేయగా, కేసు నమోదు చేసుకొని చార్జిషీట్‌ను దాఖలు చేశారు. మంగళ వారం సికింద్రాబాద్ రెండో ఎం ఎం కోర్టు న్యాయమూర్తి ఆ ముగ్గురు నిం దితులకు పైవిధంగా తీర్పు ఇచ్చారు.

పిల్లలు పుట్టడం లేదని..

కాచిగూడ,ఆగస్టు 13: పిల్లలు పుట్ట డంలేదని మనస్థాపంతో ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘ టన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం గోల్నాక చర్చిలైన్ ప్రాంతానికి చెందిన రాంచందర్ భార్య బాజెర్ల పుణ్యవతి ప్రైవేటు ఉద్యోగి. కొంత కాలంగా పిల్లలు పుట్ట డంలేదు. దీంతో భార్యాభర్తలకు తరు చుగా గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం మనస్థాపం చెందిన పుణ్యవతి ప్యాన్‌కు చీరతో ఆత్మహ త్యకు పాల్పడింది. కాచిగూడ పోలీసు లకు సోదరుడు నాగరాజు సమా చారంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై నరేశ్, క్లుస్టీం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఎస్సీ హాస్టల్ లో ఏసీబీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

ఎస్సీ హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్

ఆబిడ్స్, ఆగస్టు 13 : విద్యార్థులు తమ ఇండ్లను వదిలి వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నత చదువులు చదవాలన్న ఆశతో ప్రభుత్వ హాస్ట ల్‌లో ఉండటానికి వస్తే ఇక్కడ హాస్టల్ అధికారులు మాత్రం విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుకుంటున్నారు. నగరం నడిబొడ్డున మొజం జాహి మార్కెట్ జాంబాగ్‌లో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థుల అవ స్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. దీనిపై విద్యార్థులు ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు చేయడంతో మంగళవారం ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ నేతృత్వంలో ఏసీబీ అధికారులు హాస్టల్‌లో తనిఖీలు నిర్వహించారు. గడువు తీరిన ఆహారాన్ని ఇస్తున్నారని, పండ్లు ,పాలు,గుడ్లు ఇవ్వడం లేదని, వారంలో రెండు సార్లు చికెన్ ఇవ్వాల్సి ఉండగా ఒక్కసారి మాత్రమే ఇస్తున్నారని విద్యార్థులు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన అధికారులు పరిస్థితులు దారుణంగా ఉన్నట్లు గుర్తించారు. హాస్టల్ నిర్వహణపై రిపోర్టు తయారు చేసి ఉన్న తాధికారులకు పంపుతామని డీఎస్పీ గంగసాని శ్రీధర్ తెలిపారు.

రెండు రోజులు...ఏడు దవాఖానలు

ప్రసవం అనంతరం గర్భిణి మృత్యువాత

సుల్తాన్‌బజార్,ఆగస్టు 13. ఓ నిండు గర్భిణి రెండు రోజుల పాటు ఏడు దవాఖా నలు తిరిగి గర్భంలో ఉన్న శిశువుతో మృత్యువాత పడ్డ ఘటన సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో చోటు చేసు కుంది.వివరాల్లోకి వెళితే కరీంనగర్,నారా యణ్‌పూర్,ఎల్లారెడ్డి పేట్‌కు చెందిన శిరీష 9 నెలల నిండు గర్భిణి. కాగా నెల క్రితం తన భర్త చంద్రం జీవనోపాధి నిమిత్తం దుబాయికి వెళ్లాడు. ఇదిలా ఉండగా శిరీ షకు రెండు రోజుల క్రితం 9 నెలలు నిండ టంతో నొప్పులు రాగా ఆమెనె కుటుంబ సభ్యులు సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకువెళ్లారు. అక్కడ నొప్పులు,ఆయా సం ఎక్కువ కావడంతో సిరి సిల్లలోని దవా ఖానాకు తరలించారు.అక్కడా వైద్యులు పట్టుకోకపోవడంతో అక్కడి నుండి మంగళ వారం సికింద్రాబాద్ యశోదకు తీసుకు రాగా అక్కడ వైద్యులు చేర్చుకోకపోవడంతో అటు నుండి పంజాగుట్టలోని నిమ్స్ దవా ఖానాకు తీసుకెళ్లారు.అక్కడ ససేమిరా అన డంతో ఉస్మానియా దవాఖానకు తీసు కొచ్చారు.అక్కడ వైద్యుల సూచనల మేరకు కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానకు మంగళవారం తెల్లవారు జా మున తీసుకువచ్చారు.గర్భిణి శిరీష పరిస్థితి విషమ ంగా ఉండటంతో అడ్మిట్ చేసుకున్న వైద్యులు 6.30 గంటల ప్రాంతంలో శిరీ షకు ప్రసవం చేయగా బేబికి జన్మని చ్చింది.అప్పటికే కడుపులో శిశువు మృతి చెంది ఉంది.ప్రసవం అనంతరం శిరీష ఆరోగ్య పరిస్థితి విషమించింది.బీపీ హై కావడం పల్స్ పూర్తిగా పడిపోవడంతో ఉదయం 8.30 గంటల ప్రాంతంలో శిరీష మృతి చెందింది.దీంతో వైద్యులు శిరీష, శిశువు మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆయసం,నొప్పులతో బాధ పడ్డ గర్భిణిని వైద్యులు సకాలంలో పట్టించు కోకపోవడంతోనే శిరీష మృతి చెందిందని కుటుంబ సభ్యులు వాపోయారు.

స్వాతంత్ర్య సమరయోధులకు అధిక ప్రాధాన్యం

తిరంగా బైక్ ర్యాలీలో డా.ఎన్.గౌతంరావు, పార్టీ నాయకులు

అంబర్‌పేట, ఆగస్టు 13: భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసిన వారిని కేంద్రంలోని నరేం ద్రమోడీ ప్రభు త్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ గౌరవిస్తుందని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు అన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో అంబర్ పేట చే నంబర్ చౌరస్తా నుంచి కాచిగూడ లోని వీర సావర్కర్ చౌరస్తా వరకు భారీగా తిరంగా బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతంరావు మాట్లాడుతూ వీర సావర్కర్, మహాత్మాగాంధీ, నేతాజీ సుభా ష్‌చంద్రబోస్ వంటి ఎంతో మంది దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, సీనియర్ నాయ కులు ఎక్కాల నందు, సి.వినోద్‌యాదవ్, సూర్యప్రకాష్‌సింగ్, ఇ.అజయ్‌కుమార్, వనం రమేష్, శ్యాంరాజ్, బుచ్చిరెడ్డి, చుక్క జగన్, పి.గోవర్ధన్‌రెడ్డి, అచ్చిని రమేష్, అచ్చిని మహేష్, పుట్ట పాండురంగయ్య, ఎ.యశ్వంత్, నాగభూషణం చారి, రాంరెడ్డి, మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు నిలి పి వేయాలని గ్రేటర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు మంగళ వారం రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల కమిషనర్ భువనగిరి ఉదయ్ కుమార్‌ను గ్రేటర్ పద్మశాలి సంఘం ప్రతినిధి చిక్కా దేవదాసుతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. – గోల్నాక, ఆగస్టు 13

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ,ఆగస్టు 13: రోడ్డు దాటుతుం డగా బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై డి.సుభాశ్ తెలి పిన వివరాల ప్రకారం పీఎఫ్ క్వార్టర్స్ ప్రాంతానికి చెందిన గోపాలకృష్ణ పీఎఫ్ కార్యాలయంలో పనిచేస్తాడు.మంగళవా రం బర్కత్‌పురలో రోడ్డు దాటుతుండగా ద్విచక్రదారుడు గోపాలకృష్ణను ఢీకొట్టా డు.దీంతో అతడిగా తీవ్ర గాయాల య్యా యి. సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించగా చికిత్స పొందు తూ రాత్రి మృతి చెందాడు.ద్విచక్రదా రుడిని అదుపులోకి తీసుకొని కేసు నమో దు చేసినట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

కాచిగూడ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు

కాచిగూడ,ఆగస్టు 13: స్వాతంత్ర్యత దినో త్సవాన్ని పురస్కరించుకుని కాచిగూడలో అవంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా రైల్వేస్టేషన్,ఆర్టీసీ బస్టాండ్‌లో తని ఖీలు చేపట్టినట్లు కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ అన్నారు. మంగళవారం రాత్రి ప్లాట్‌ఫారాలు, పలు టీ స్టాల్‌లలో తనిఖీలు చేపట్టారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైల్వే స్టేషన్,ఆర్టీసీ బస్టాండ్‌లో అనుమానిత వ్యక్తులు కనబడినా సంచరించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహక రించాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హెచ్.నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి



బస్తీలో నెలకొన్న సమస్యలను ఎంపీ అసదుద్దీన్‌కు వివరిస్తున్న కార్పొరేటర్ జాఫర్‌ఖాన్

ఆబిడ్స్ ఆగస్టు 13: ప్రజలకు అభివృ ద్ధిని అందించడానికి ప్రజాప్రతిని ధులు నిరంతరం పనిచేయాలని హైదరాబాద్ ఎంపీ,ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మంగళవారం నాంపల్లి నియోజక వర్గం మల్లేపల్లి డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి మల్లే పల్లి డివిజన్‌లో ఉన్న పలు సమ స్యలను వివరించారు. దీనికి స్పందిం చిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లా డుతూ ప్రజలకు అభివృద్ధిని అందించ డానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

22న మెగాస్టార్ ప్రతిభా పురస్కారాలు

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 13. కళాదర్బార్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22న ప్రముఖ సినీ నటుడు చిరం జీవి 69వ జన్మదినాన్ని పురస్కరించు కుని హిమాయత్‌నగర్‌లో గల ఎలి వెట్స్ ఎలైట్ స్టూడియోలో పలువురు నటులకు మెగాస్టార్ ప్రతిభా పురస్కా రాలను ప్రదానం చేయనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు పొత్తూరి రంగారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. కార్యక్రమ పోస్టర్‌ను గాయనీ గాయకులు రవికుమార్, దిల్లు, శ్రీదే